జయములివ్వు తల్లీ.. జగన్మాత..!


లలితాంబికకు శ్రీ మహాలక్ష్మీ అలంకారం


శ్రీ కాళరాత్రి అలంకారంలో విజయదుర్గమ్మ


శ్రీ రాజేశ్వరీగా గడ్డిబజారు కణాంబదేవి


శ్రీ త్రిపురసుందరిగా వాసవీ కన్యకాంబ


మధుర మీనాక్షిగా నదివీధి గంగమ్మ


భావనారుషి ఆలయంలో శ్రీ ధనలక్ష్మీ అలంకారం


సత్యదేవునికి శ్రీ లక్ష్మీనారాయణుని అలంకారం


శ్రీ విజయదుర్గగా బాల పోలేరమ్మ


లలితాంబిక దర్శనం కోసం వేచివున్న భక్తులు


విజయదుర్గమ్మ సన్నిధిలో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు

కడప కల్చరల్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఏడవ రోజైన శనివారం కడప నగరంలోని మున్సిపల్ స్టేడియం వద్ద గల శ్రీ రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని బాలత్రిపురసుందరీదేవిగా, హనుమప్పవీధిలోని భద్రావతి భావనారాయణస్వామి ఆలయంలో శ్రీ ధనలక్ష్మిగా, చిన్నబెస్తవీధిలోని బాల పోలేరమ్మను శ్రీ విజయదుర్గాదేవిగా అలంకరించారు. దేవునికడపలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వరుడిని గరుడ వాహనంపై కొలువుదీర్చి పాతకడప పురవీధుల్లో ఊరేగించారు. గడ్డిబజారు శ్రీలక్ష్మీసత్యనారాయణస్వామి ఆలయంలో శ్రీలక్ష్మీనారాయణస్వామి తోట సెట్టింగ్‌లో కొలువుదీర్చారు. అమ్మవారిశాలలో శ్రీ కన్యకాంబను శ్రీ త్రిపురసుందరీదేవిగా, గడ్డిబజారులోని శ్రీ కణాంబదేవిని శ్రీ రాజరాజేశ్వరీగా, నదివీధి గంగమ్మను మధుర మీనాక్షిని తోట సెట్టింగ్‌లో తీర్చిదిద్దారు. ఎర్రముక్కపల్లె చౌడేశ్వరీదేవిని సరస్వతీ మాతగా, నబీకోటలో శ్రీ మహాగౌరీగా, దశమహావిద్య భువనేశ్వరీమాతను మహాలక్ష్మిగా కొలువుదీర్చారు. అలాగే శ్రీ విజయదుర్గ ఆలయంలో అమ్మవారికి కాళరాత్రిదేవిగా అలంకరించారు. శ్రీ లలితాంబిక ఆలయంలో శ్రీమహాలక్ష్మిదేవిగా అలంకరించారు.

పార్కు పనులు పూర్తి చేయాలి

కడప కార్పొరేషన్ : కడప నగరంలో మొదలు పెట్టిన శాస్త్రి నగర్ పార్కు, అక్కాయపల్లె పార్కులను త్వరగా పూర్తి చేయాలని కేఎంసీ కమిషనర్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. శనివారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా ఆయన ఫుడ్ ప్లాజా, ఎయిర్‌పోర్టు జంక్షన్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కడప ఫుడ్‌ప్లాజా పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. భగత్ సింగ్ పార్కులో మొక్కలు క్రమపద్ధతిలో నాటించాలన్నారు. శాస్త్రినగర్ పార్కులో కొండవేప, కదంబ మొక్కలు నాటించాలని హార్టికల్చర్ విభాగ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ కుమార్, 45వ డివిజన్ ఇన్‌చార్జి శ్రీనివాసులరెడ్డి, టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

వాహన ఎక్ఛేంజ్ మేళాకు విశేష స్పందన

కడప కార్పొరేషన్ : దసరా, దీపావళి పండుగల సందర్భంగా హరూన్ బజాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ఎక్ఛేంజ్ మేళాకు విశేష స్పందన లభించినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అహమ్మద్‌బాషా తెలిపారు. శనివారం ఎక్ఛేంజ్ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ వినియోగదారులు రూ.14 వేల వరకూ ఆదా చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. అక్టోబర్ 21 నుంచి 24 వరకూ ఈ మేళా కొనసాగుతుందన్నారు. ఏదైనా వాహనాన్ని ఎక్ఛేంజ్ చేస్తే రూ.4 వేలు బోనస్ ఇస్తామన్నారు. అతి తక్కువ డౌన్‌పేమెంట్ రూ.6999 నుంచి ప్రారంభమవుతుందని, పల్సర్ 125 వాహనానికి డౌన్ పేమెంట్ రూ.9999 చెల్లిస్తే చాలన్నారు. ప్రతి బజాజ్ వాహన కొనుగోలుపై రూ.10 వేల వరకూ క్యాష్ డిస్కౌంట్ ఉందని, ఆరేళ్ల వారంటీ, రోడ్ సైడ్ అసిస్టెన్స్ ఒక ఏడాది ఉచితమన్నారు. స్పాట్ ఎక్ఛేంజ్, ఫైనాన్స్, అప్రూవల్, డెలివరీతోపాటు తక్కువ వడ్డీరేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు ఉన్నాయని తెలిపారు. శనివారం జిల్లా వ్యాప్తంగా 145 డెలివరీలు ఇచ్చామని, 180 బుకింగ్స్ జరిగాయని తెలిపారు.


వాహనం కొనుగోలు చేసిన వ్యక్తితో హరూన్ బజాజ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అహమ్మద్‌బాషా

హోండా షోరూం ప్రారంభం


మొదటి వాహనం కొనుగోలు చేసిన వారికి తాళాలు అందజేస్తున్న షోరూం ఎండీ సుంకర శ్రీనివాస్

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని అల్మాస్‌పేటలో హోండా బిగ్ వింగ్ 350 సీసీ షోరూం నూతనంగా ప్రారంభమైంది. హోండా జనరల్ మేనేజర్ గగన్‌బీర్ సింగ్, సెక్షన్ మేనేజర్ జె.వెంకటరమణ, డీలర్ డెవలపర్ మేనేజర్ రోహన్ ప్రతాప్‌సింగ్, శ్రీ అమోఘా హోండా చైర్మన్ సుంకర శ్రీనివాస్, డైరెక్టర్ సుంకర ఐశ్వర్యలు ముఖ్య అతిథులుగా హాజరై ఈ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 350సీసీ వాహనం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్మూత్ ఇంజిన్‌తో తయారైందని, డ్యూయల్ డిస్క్, ట్రిప్ డిజిటల్ మీటర్ కలిగి ఉందని తెలిపారు. మొదటి రోజు 5 వాహనాలు డెలివరీ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం జనరల్ మేనేజర్ మల్లికార్జున, ప్రశాంత్, ఫైనాన్స్ మేనేజర్లు పాల్గొన్నారు.

దైవ మార్గం అనుసరించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలని దైవ సేవకులు జేసుదాసు తెలిపారు. నగరంలోని ప్రకాశ్ నగర్‌లో గల బేతేలు ప్రార్థనా మందిరంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న బైబిల్ విరామ పాఠశాల ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ పరిచారకులు ఏబీ ప్రసాద్‌రావు, మోషే, శేఖర్, వినయ్, జడ్డా ఆనంద్, దైవ సేవకులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని కడప అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. శనివారం నాగరాజుపేట–2 సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ట్రైనింగ్ వైద్యులచే ప్రజలతో మాట్లాడి పలు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నలత, సర్వేశ్వర్, ట్రైనీ వైద్యులు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా జోనల్ ఇన్‌చార్జి నియామకం

కడప కోటిరెడ్డిసర్కిల్ : బీజేపీ ఎస్సీ మోర్చా కోస్తా, ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జిగా అనంత కేశవరావును ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ నియమించారు. ఈ మేరకు ఆయన నియామక పత్రాన్ని అందజేశారు.

ప్రాంతీయ అస్తిత్వానికి అద్దం పట్టే కావ్యం 'పెన్నేటి పాట'

కడప కల్చరల్ : రాయలసీమ రైతుల బాధామయ జీవన చిత్రం, పెన్నేటి ప్రాంత కన్నీటిగాథను వర్ణిస్తూ విద్వాన్ విశ్వం రచించిన 'పెన్నేటిపాట' కావ్యం ప్రాంతీయ అస్తిత్వానికి అద్దం పట్టేలా ఉందని యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శనివారం ప్రసిద్ధకవి, సంపాదకులు విద్వాన్ విశ్వం 109వ జయంతిని, కవి, విమర్శకులు రూపనగుడి నారాయణరావు 143వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, గ్రంథపాలకులు ఎస్.రమేశ్‌రావు, కొత్తపల్లి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ ఉప్పు.. ఆరోగ్యదాయకం

కడప రూరల్ : అయోడిన్ ఉప్పు వాడకం వల్ల మెరుగైన ఆరోగ్యం సమకూరుతుందని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరకుమార్, ఆర్‌బీఎస్‌కే కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.వెంకట చంద్రారెడ్డి తెలిపారు. కడప నగరం అక్కాయపల్లె అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో శనివారం ప్రపంచ అయోడిన్ లోపం దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రమణమ్మ, కుమారి, నవీన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని థియేటర్ల యాజమాన్యాలు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : సినిమా థియేటర్ల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు డీవైఎఫ్ఐ నాయకులు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో డీఆర్వో గంగాధర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి షాకీర్ పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్ పరిశీలన

వైవీయూ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎమ్మెస్సీ బోటనీ విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్‌ను శనివారం సందర్శించారు. వృక్ష శాస్త్ర శాఖ ఆచార్యులు, గార్డెన్ సంచాలకులు ఏ మధుసూదన్‌రెడ్డి గార్డెన్‌లో పెరుగుతున్న మొక్కలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ సహ ఆచార్యులు డాక్టర్ సిద్ధార్థ, విశ్వవిద్యాలయ ఉపకులపతి చింతా సుధాకర్, కుల సచివులు వై.పి.వెంకటసుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్.రఘునాథరెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఎస్.ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.